GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 243 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : ఏప్రిల్ 23-2024 | పేజీలు : 2

## ఘనంగా 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవం..

**టీ మీడియా, ఏప్రిల్ 22,ఢిల్లీ :**



ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను ప్రదానం చేశారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మెగాస్టార్ చిరంజీవి కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మ పురస్కారాలు అందుకున్న వారిలో బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి (పద్మ భూషణ్), ప్రముఖ గాయని ఉషా ఉతుప్ (పద్మ భూషణ్), ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ రామ్ నాయక్ (పద్మ భూషణ్), ప్రముఖ పారిశ్రామికవేత్త సీతారామ్ జిందాల్ (పద్మ భూషణ్) తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హొంమంత్రి అమిత్ షా, విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జై శంకర్ తదితరులు హాజరయ్యారు.

## పార్లమెంటు ఎన్నికల్లో మొయిజ్జు పార్టీ విజయం

**టీ మీడియా, ఏప్రిల్ 22,మాలె :**



మాల్దీవుల పార్లమెంటరీ ఎన్నికల్లో ఆ దేశ అధ్యక్షుడు మొయిజ్జు పార్టీ పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ (పిఎన్‌సి) విజయం సాధించింది. మజ్లీస్‌లో 93 స్థానాలకు గాను పిఎన్‌సి 90 సీట్లలో పోటీ చేసింది. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో 86 స్థానాలకు గాను 66 సీట్లలో గెలుపొందింది. పార్లమెంటు హౌస్‌లో మూడింట రెండు వంతులు కన్నా ఎక్కువ.మొయిజ్జు ప్రత్యర్థి ఇబ్రహీం మొహమ్మద్ సోలిహ్ పార్టీ మాల్దీవియన్ డెమొక్రటిక్ పార్టీ (ఎండిపి) ఘోర పరాజయం పాలైంది. 41 స్థానాల్లో పోటీ చేయగా.. 12 సీట్లు కూడా గెలుపొందలేకపోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. దీంతో గతేడాది అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన మొయిజ్జు తన విధానాలను ముందుకు తీసుకువెళ్లేందుకు పార్లమెంటరీ మద్దతు లభించనుంది. ఆయన భారత వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారంటూ ప్రతిపక్షం విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే.

## 24 వేల స్కూల్ టీచర్ ఉద్యోగాలను రద్దు చేసిన హైకోర్టు

**టి మీడియా, ఏప్రిల్ 22,హైదరాబాద్:**



పశ్చిమ బెంగాల్ లో 2016లో నియమితులైన సుమారు 24 వేల మంది టీచర్లు, నాన్ టీచర్లకు కలకత్తా హైకోర్టు షాక్ ఇచ్చింది. ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లలో నియామకాల కోసం అనుసరించిన ఎంపిక ప్రక్రియ చట్టవిరుద్ధంగా ఉందని ప్రకటిస్తూ ఆ ఉద్యోగాలు పొందిన వారి అపాయింట్ మెంట్లను రద్దు చేసింది. ఆ టీచర్లంతా ఆరు వారాల్లోగా వారు పొందిన జీతాలను 12 శాతం వడ్డీతో వెనక్కి ఇచ్చేయాలని ఆదేశించింది. క్యాన్సర్ తో బాధపడుతున్న సోమా దాస్ అనే వ్యక్తికి మాత్రం మినహాయింపు ఇచ్చి ఉద్యోగంలో కొనసాగేందుకు అనుమతి ఇచ్చింది. అలాగే కొత్త టీచర్ల నియామకాల ప్రక్రియను 15 రోజుల్లోగా చేపట్టాలని బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ కు స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ దెబాంగ్సు బాసక్, మొహమ్మద్ షబ్బర్ రషీదీలతో కూడిన హైకోర్టు ధర్మాసనం తీర్పు చెప్పింది. కోర్టు తీర్పుతో గ్రూప్ సీ, డీతోపాటు 9, 10, 11, 12 తరగతుల టీచర్లకు చెందిన సుమారు 24 వేల ఉద్యోగాలు రద్దయ్యాయి.పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ ఖాళీగా ఉన్న 24, 640 టీచర్ పోస్టుల భర్తీకి 2016లో రాష్ట్ర స్థాయి ఎంపిక పరీక్ష నిర్వహించింది. అయితే అభ్యర్థుల ఎంపికలో అక్రమాలు జరిగాయని.. అనర్హులు లంచాలిచ్చి ఉద్యోగాలు పొందారని ఆరోపిస్తూ నిరుద్యోగులు రోడ్డెక్కారు. దీనిపై సుప్రీంకోర్టు ఆదేశంతో హైకోర్టు విచారణ ప్రారంభించింది. కుంభకోణం ఆరోపణలపై దర్యాప్తు చేపట్టాలని సీబీఐని ఆదేశించింది. రంగంలోకి దిగిన సీబీఐ ఈ స్కాంలో పాత్ర ఉందంటూ 2022లో నాటి విద్యాశాఖ మంత్రి పార్థా చటర్జీతోపాటు బెంగాల్ స్కూల్ సర్వీసు కమిషన్ లో పనిచేసిన కొందరు అధికారులను అరెస్టు చేసింది. పార్థా చటర్జీకి ప్రధాన అనుచరురాలైన అర్పితా ముఖర్జీకి చెందిన కోల్ కతా నివాసాన్ని సీబీఐ తనిఖీ చేయగా రూ. 21 కోట్ల నగదు, రూ. కోటికిపైగా విలువ చేసే నగలు లభించాయి. ఈ కేసులో సీబీఐ తమ దర్యాప్తు కొనసాగించి 3 నెలల్లోగా నివేదిక సమర్పించాలని హైకోర్టు తాజాగా ఆదేశించింది.

# తెలంగాణలో నకిలీ వేలి ముద్రల స్కామ్

## మూడేళ్ల నుండి ఉధృతం

- జనం సొమ్ముతో పాటు, ప్రభుత్వ నిధులు స్వాహా
- మంచిర్యాలలో మరో సారి బయుట పడ్డ బాగోతం
- రిజిస్టర్ ఆఫీస్‌లు, ప్రవైట్ సేవకేంద్రంల సహకారం

**టీ మీడియా, ఏప్రిల్ 22, హైదరాబాద్ బ్యూరో**







తెలంగాణ రాష్ట్రాన్ని నకిలీ వేలి ముద్రల స్కామ్ వెన్నాడుతోంది. సోమవారం మంచిర్యాల పోలీసులు నలుగురుని అరెస్ట్ చేసారు. వీరు 2021 నుండి ఈ నకిలీ పనులు చేస్తున్నారు. మూడేళ్ల క్రితమే మంచిర్యాలలో ఇటువంటి వ్యవహారంలో బ్యాంక్ మేనేజర్ తో పాటు పలువురు అరెస్ట్ అయ్యారు. అప్పుడు స్కామ్ సూత్రధారుడు ఆంధ్రప్రదేశ్ కి చెందిన వ్యక్తి. ఇప్పుడు మధ్యప్రదేశ్ కి చెందిన వ్యక్తి సూత్రధారిగా తెలుస్తోంది. దేశం లోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు తెలంగాణ అడ్డాగా జనం సొమ్ము తో పాటు, ప్రభుత్వ నిధులు కాజేస్తున్నారు. ఇక్కడ కొంతమంది డబ్బులకు ఆశపడి తప్పుడు వ్యవహారానికి సహాయం చేస్తున్నారనేది తేలింది. 2023 అక్టోబర్ 28న హైదరాబాద్‌లో నకిలీ వేలి ముద్రల వ్యవహారం వెలుగు చూసింది. అది మర్చిపోక ముందే అదే ఏడాది నవంబర్ 23న హైదరాబాద్, మంచిర్యాలలో ఇదే నేరాలు బయుటపడ్డాయి. 2024 ఏప్రిల్‌లో మంచిర్యాలలో మరోసారి వెలుగు చూసింది. ఈ స్కామ్‌లో రిజిస్టర్ కార్యలయాలు, ప్రభుత్వ సంస్థ లకు చెందిన ప్రయివేట్ సేవా కేంద్రాలు ప్రధాన కేంద్రాలుగా వేలి ముద్రలు సేకరణ చేసి నకిలీవి తయారు చేస్తున్నారని తేలింది.

### మంచిర్యాల పోలీస్ అధికారుల మాటల్లో..

ప్రధాన మంత్రి కౌశల్య కేంద్ స్కీమ్‌కు సంబందించి ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా అవకతవకలకు పాల్పడిన అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటడ్ సంస్థ నిర్వాహకులను పోలీసులు అరెస్ట్ చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ మీడియా సమావేశంలో పలు వివరాలను వెల్లడించారు.

### నిందితుల వివరాలు

1) మల్లికార్జున్, హైదరాబాద్2) సలీం జాఫర్, నర్సంపేట3) వెంకటేష్, నర్సంపేట4) దేవేందర్, మంచిర్యాల వివరాల్లోకి వెళితే...

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి కౌశల్య కేంద్ అనే పథకం ద్వారా దేశంలోని నిరుద్యోగ యువత ఉపాధి కోసం స్కిల్ డెవలప్మెంట్‌కు ఉచితంగా పలు కోర్స్ లను అందిస్తోంది. ఈ స్కీమ్‌ను ప్రభుత్వం భోపాల్ కేంద్రంగా నిర్వహించబడుతున్న అల్టివే ్నట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు బాధ్యతలు అప్పగించినది. ఈ సంస్థకు సంబందించి తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నందు కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. భోపాల్ లో హెడ్ ఆఫీస్ ఆర్గనైజర్ గా సాహిల్ వలి, హైదరాబాద్ లోని మధురానగర్ నగర్ నందు వున్న ఆఫీస్ ఇంచార్జ్ గా ఆవునురి శ్రీనివాస్ బాధ్యతలు నిర్వర్తి స్తున్నారు. మంచిర్యాల. హుజుర్ నగర్, జనగామ లో ఈ సంస్థ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు వున్నాయి. మంచిర్యాల సెంటర్ ఆర్గనైజర్ గా నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన మల్లికార్జున్ అనే వ్యక్తి పని చేస్తున్నాడు. గత 2020 నుంచి ఏడాదికి 320 మందికి చొప్పున ప్రతి సెంటర్ లో నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ లలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. యువకులకు కోర్సులలో ట్రైనింగ్ కల్పించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం గతంలో ఒక్కొక్క యువకునికి 13 వేలు చొప్పున నిధులు మంజూరు చేసింది. ఈ సవంత్సరం నుండి 720 మందికి పెంచింది. ఒక్కొక్క యువకుని ట్రైనింగ్ కోసం మూడు వేల రూపాయలు చొప్పున కేటాయించింఇ. ఈ కోర్స్ లకు హాజరు అయ్యే అభ్యర్థుల అటెండెన్స్ ఆధారంగా మాత్రమే నిధులు కేటాయించబడుతాయి. మంచిర్యాల సెంటర్ లో ఈ సంవత్సరం 300 అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అందులో కూడా ప్రతి రోజు సగటున 50 మంది యువకులే హాజరవుతున్నారు. అందువలన సంస్థ కు హాజరు శాతం ప్రకారం తక్కువ నిధులు కేటాయించబడుత ్నన్నాయి. దానివలన సంస్థ కు రాబడి తక్కువ కావడం వలన హెడ్ ఆఫీస్ నిర్వాహకుడు సాహిల్ వలి, హైదరాబాద్ ఆఫీస్ ఇంచార్జ్ ఆవునురి శ్రీనివాస్ సూచన మేరకు మంచిర్యాల సెంటర్ ఇంచార్జ్ వ ్నల్లికార్జున్ తనకు పరిచయస్తుడైన నర్సంపేట కు చెందిన విజయ్ అనే వ్యక్తి సూచన మేరకు నర్సంపేటకు చెందిన సలీం జాఫర్, వెంకటేశ్వర్లు సహాయంతో 250 మంది అభ్యర్థుల ఫేక్ ఫింగర్ ప్రింట్ లను తయారు చేశారు. గైర్హాజరు అయిన అభ్యర్థుల అటెండెన్స్ ను ఆ ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా బయోమెట్రిక్ మిషన్ లో నమోదు చేసి అందరూ హాజైరెనట్లు నివేదికలు కేంద్ర ప్రభుత్వానికి సవుర్పించి నిధులు కాజేస్తున్నారు. ఈ స్కామ్ గురించి రామగుండం సీపికి సమాచారం రావడంతో వెంటనే టాస్క్ ఫోర్స్ వారిని రంగంలోకి దింపారు. మంచిర్యాల లో నిర్వహింపబడుతున్న సెంటర్ నందు తనిఖీ చేసి అక్కడ ఆఫీస్ ఇంచార్జ్ గా వున్న దేవేందర్ ను విచారించగా ఈ స్కామ్ వివరాలు బయుటపడ్డాయి. స్కామ్ గురించి విచారణ చేయవలసిందిగా డీసీపీని సిపి ఆదేశించడంతో మంచిర్యాల పోలీసులు దేవేందర్ ను పట్టుకొని అతని ఆఫీస్ లో వున్న ఫేక్ ఫింగర్ ప్రింట్స్‌ను, ఆఫీస్ రికార్డులను జప్తు చేశారు. హైదరాబాద్ కు చెందిన మల్లికార్జున్ ను, నర్సంపేట కు చెందిన సలీం జాఫర్‌ను, వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఫేక్ ఫింగర్ ప్రింట్ తయారు చేయుటకు ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కామ్ లో ముఖ్య సూత్రధారులైన భోపాల్ కు చెందిన సాహిల్‌ను, హైదరాబాద్ కు చెందిన అవునూరి శ్రీనివాస్‌ను తదుపరి విచారణ అనంతరం అరెస్ట్ చేయ్యవలసి ఉందన్నారు.

### గతం పరిశీలిస్తే...

2022లో ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా కి చెందిన నల్ల గొల్ల వెంకటేశ్వర్లు హైదరాబాద్ వచ్చి స్థిర పడి ముఠా ఏర్పాటు చేసాడు. రిజిస్టర్ కార్యాలయం వారి సహాయం తో వేలి ముద్ర లు సేకరించి వాటికీ నకిలీలు తయారు చేసి 2023 నవంబర్ 11 వరకు 2500 మంది డబ్బులు బ్యాంక్ ఖాతా నుండి స్వాహా చేసారు. వీరిట్కపె హైదరాబాద్ తో పాటు మంచిర్యాలలో కేసులు నమోదయ్యాయి.

– 2023 అక్టోబర్‌లె హైదరాబాద్ జిహెచ్‌ఎంసి లోని 36 మంది నకిలీ వేలి ముద్రలతో (బయో మెట్రిక్ మిషన్ )హాజరు వేయడం ద్వారా రు 86.4 లక్షలు స్వాహా చేశారు. – 2024 ఏప్రిల్ 22న మంచిర్యాలలో వెలుగు చూసిన నకిలీ బయో మెట్రిక్‌లో రూ. 36 లక్షల స్వాహా పర్వం బయట పడింది. ఖమ్మంతో పాటు, పలు జిల్లాలో ఈ స్కామ్ జరిగిందనే అనుమానాలున్నాయి.

### లోతైన దర్యాప్తు అవసరం..

మూడేళ్లు నుండీ నకిలీ వేలి ముద్రల స్కామ్ లు బయుటకు వస్తున్నా దర్యాప్తు కొనసాగింపు లేదు. మంచిర్యాల పోలీస్ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం.. ప్రధాన మంత్రి కౌసల్య పథకం బయో మెట్రిక్ కుంభ కోణం దేశ వ్యాప్తంగా కోట్లలో ఉంది. బడా రాజకియ నేతలుండటం దర్యాప్తు ముందు కు వెళ్ళకపోవడానికి కారణంగా తెల్నస్తోంది.

(స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ మరో కథనంలో...)

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వల్ల రైతాంగానికి నష్టం

- చట్టం చేయాలని పార్లమెంట్‌లో డిమాండ్ చేశాం
- ఓట్ల కోసమే కాంగ్రెస్ వాగ్దానాలు
- ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

**టీ మీడియా, ఏప్రిల్ 22,ఖమ్మం:**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల తెలంగాణ రైతాంగం నష్టపోతుందని బీ.ఆర్.యస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం నాడు ఉదయం ఖమ్మం నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించిన ఆయన అక్కడ ఉన్న రైతులు, హమలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన కరువు తో సాగునీరు, తాగునీరు లేక రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో సాగునీరు అందకపోవడం వల్ల వరి పంట ఎండిపోయి రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారన్నారు వెంటనే పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట సాగు చేయడానికి బాగా ఖర్చు వచ్చిందని దిగుబడి తగ్గిందని రైతులు తనతో మాట్లాడుతూ చెప్పారని అయితే రైతాంగ సమస్యల పై పార్లమెంట్ లో మాట్లాడినప్పుడు. ఎన్నోసార్లు ఎంఎస్పీ (మినిమం సపోర్ట్ ప్రైస్) అమలు చేయాలని దానికి ప్రత్యేక చట్టం చేయాలని కోరిన కేంద్రం స్పందించలేదన్నారు. స్వామినాథన్ ఇచ్చిన సూచనలు అమలు చేయాలన్న స్పందన లేదన్నారు. ఓట్ల రాజకీయం కోసమే కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు చేస్తుందని రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, పెన్సన్లు పెంచి ఇస్తామన్న హామీలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆ విషయాని ప్రజలు తెలుసుకొని మరల కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం గొంతెత్తి మాట్లాడేది ఒక్క బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలే అన్నారు అందుకే బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలిసిన అవసరం ఉందన్నారు రైతాంగానికి పెద్దపేట వేసిన కేసీఆర్ కు మద్దతుగా కారు గుర్తు పై ఓటేసి బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, మాటేటి నాగేశ్వరరావు, చిన్ని కృష్ణారావు, సతీష్, నరేష్, మెంతుల శ్రీశైలం, కోలేటి నవీన్, తాళ్లూరి శ్రీనివాస్, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కవిత బెయిల్ పిటిషన్‌పై మే 2న కోర్టు తుది ఉత్తర్వులు

**టీ మీడియా, ఏప్రిల్ 22, ఢిల్లీ:**



మద్యం విధానం సీబీఐ కేసులో రౌస్ అవెన్యూ కోర్టులో కవిత బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్‌పై మే 2న కోర్టు తుది ఉత్తర్వులుబి వెలువరించనుంది. పీఎంఎల్‌ఏ సెక్షన్ 45 ప్రకారం బెయిల్‌కు కవిత అర్హురాలు అని ఆమె తరఫు న్యాయవాది వాదించారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే కవితను అరెస్ట్ చేశారని కోర్టుకు విన్నవించారు. ఈడీ కస్టడీలో సీబీఐ ఎందుకు అరెస్టు చేసింది? అని ప్రశ్నించారు. ఆమెను అరెస్ట్ చేయాల్సిన అవసరం లేకున్నా.. చేశారని తెలిపారు. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసులకు అరెస్టు అవసరం లేదనివివరించారు.మరోవైపు కవితకు బెయిల్ ఇవ్వొద్దని సీబీఐ కోర్టును కోరింది.లిఆమె దర్యాప్తును ప్రభావితం చేయగలధని సీబీఐ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. లిక్కర్ కేసులో కవిత కీలక వ్యక్తిగా ఉన్నారని చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం బెయిల్ విషయంలో మే 2వ తేదీన ఉత్తర్వులు వెలువరిస్తామని తెలిపింది.



## ఎరుగుతోన్న ఎండ తీవ్రత

- 147 మండలాల్లో వడగాడ్పులు

**టీ మీడియా, ఏప్రిల్ 22,అమరావతి బ్యూరో :**

రాష్ట్రంలో ఎండ తీవ్రత రోజురోజుకూ అధికమవుతోంది. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా చాలా జిల్లాల్లో 42 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా విజయనగరం జిల్లా జామిలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కొత్తవలసలో 44.4, వేపాడలో 44 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాకినాడ జిల్లా గొల్లప్రోలులో 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. శ్రీకాకుళం జిల్లాలో దాదాపు పది మండలాల్లో 42.5 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అనకాపల్లి జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక ఎండ వేడిమికి విపరీతమైన ఉక్కపోత తోడుకావటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలోనూ వేడి తగ్గడం లేదు. ప్రధానంగా విజయవాడ, చుట్టుపక్కల ప్రాంతాల్లో వేడి, ఉక్కపోత చాలా తీవ్రస్థాయిలో ఉంటోంది. ఈ నేపథ్యంలోనే అనేక మంది ప్రజలు వడదెబ్బకు గురై ఆస్పత్రుల పాలవుతున్నారు. కాగా, సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 65 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీయగా.. 98 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. మంళవారం 43 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 104 మండలాల్లో వడగాడ్పులు ఉంటాయని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ప్రజలు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించింది.

## రియల్ ఎస్టేట్ పరిశ్రమ, ప్రభుత్వానికి మధ్య వారధిగా 'నారెడ్కో'

- జాతీయ అధ్యక్షుడు హరిబాబు

**టీ మీడియా, ఏప్రిల్ 22,విజయవాడ :**




రియల్ ఎస్టేట్ పరిశ్రమ, ప్రభుత్వానికి మధ్య వారధిగా నేషనల్ రియల్ ఎస్టేట్ కౌన్సిల్ వ్యవహరిస్తుందని (నారెడ్కో) ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు జి. హరిబాబు అన్నారు. రియల్ ఎస్టేట్ పరిశ్రమ వృద్ధిని ప్రోత్సహించే వాతావరణాన్ని సృష్టించటమే ధ్యేయంగా ముందడుగు వేస్తున్నామన్నారు. జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి సెంట్రల్ జోన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయవాడ వేదికగా నిర్వహించారు. మాలక్ష్మి గ్రూపు సిఇఓ సందీప్ మండవ అధ్యక్షునిగా 20 మందితో కూడిన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. కేంద్ర ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వీయ నియంత్రణ కలిగిన సంస్థగా స్థిరాస్తి రంగంలో నారెడ్కో సేవలు అందిస్తోంది. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ సలహా, సంప్రదింపు ప్రక్రియల ద్వారా పరిశ్రమ, ప్రభుత్వాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. స్థిరాస్తి రంగంలోని సభ్యుల మధ్య సమన్వయం, సహకారంతో ఈ రంగాన్ని ప్రభావితం చేసే కీలక విధానాలు, సంస్కరణల రూపకల్పనలో నారెడ్కో క్రియాశీలక భూమిక పోషిస్తుందన్నారు. ప్రాంతీయంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగైనప్పుడే స్థిరాస్తి రంగం వేగవంతమైన అడుగులు వేయగలుగుతుందన్నారు. విభిన్న రాష్ట్రాలలో స్థిరాస్తి రంగం అకాశమే హద్దుగా ఎదుగుతుండగా, ఆంధ్రప్రదేశ్ లో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నారెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు జి. చక్రధర్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి అయా ప్రభుత్వాలతో మరింతగా సమన్వయం సాధించవలసి ఉందన్నారు. నారెడ్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామయ్య మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి సాధించాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలను సరళీకరించవలసి ఉందన్నారు. జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి సెంట్రల్ జోన్ నూతన అధ్యక్షునిగా భాధ్యతలు స్వీకరించిన మాలక్ష్మి గ్రూపు సిఇఓ సందీప్ మండవ మాట్లాడుతూ స్థిరాస్తి రంగం బలోపేతానికి అవసరమైన అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్థిరాస్తి రంగం అంటే సమాజానికి సంపద సృష్టించటమేనని, ప్రభుత్వాల దృక్పథం ఆతీరుగా మారేలా సమన్వయం చేస్తామని వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నేషనల్ రియల్ ఎస్టేట్ డవలప్ మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) పురోగతికి ప్రయత్నిస్తామన్నారు. వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించే క్రమంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సందీప్ మండవ పేర్కొన్నారు.

నూతన కార్యవర్గంగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో కార్యనిర్వాహక ఉపాధ్యక్షులుగా ఎం.రాంబాబు, శరత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సాదినేని వెంకట రమణ, కోశాధికారిగా పోట్ల వెంకట కృష్ణ ఉన్నారు. కార్యనిర్వాహక కార్యదర్శిగా జి. హరిప్రసాద రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం. గణేష్ కుమార్, సిహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా పి.రాజకుమార్, రత్న కుమార్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాసరావు, శ్రీనివాస్ మెహర్, సురేష్, శ్రీనివాస్, కృష్ణ కిషోర్, వేణు మాధవ్, చైతన్య, విశ్వనాథ్, మల్లేశ్వరరావు, వివి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో నారెడ్కో రాష్ట్ర కార్యదర్శి కిరణ్ పరుచూరి, ఎన్నికల అధికారి కోనేరు రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. నారెడ్కో సెంట్రల్ జోన్ గౌరవ ఛైర్మన్ గా గద్దె రాజలింగం వ్యవహరించనున్నారు.

# ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్సెస్ చిన్నారెడ్డి..

- ఇద్దరు నేతల మధ్య సైలెంట్ వార్..!
- ఇతర పార్టీల కార్యకర్తలను చేర్చుకోవడంలో పోటీ



**టీ మీడియా, ఏప్రిల్ 22, వనపర్తి బ్యూరో :**
ఒక్క నియోజకవర్గంలో రెండు వర్గాలతో కాంగ్రెస్ రాజకీయాలు కాకరేపుతున్నాయి. ఇతర పార్టీల నుంచి కార్యకర్తలను చేర్చుకోవడంలో ఇరు వర్గాలు పోటీ పడడం రచ్చకెక్కింది. ఆ నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యే వర్సెస్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుగా వర్గ విభేదాలు తారా స్థాయికి చేరుతున్నాయి. ఇతర పార్టీల నుంచి చేరికలు ఆపాలంటూ చిన్నారెడ్డి వర్గం నేతలు ఏకంగా ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన ఘటన ఉమ్మడి జిల్లాలో సంచలనంగా మారింది.వనపర్తి నియోజకవర్గంలో గత కొంతకాలంగాఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మధ్య వర్గ విభేదాలు కొనసాగుతున్నాయి. ఇన్నాళ్లు అంతర్గతంగా సాగిన ఇంటిపోరు ఇటీవలే చేరికలకు పార్టీ అధిష్టానం పచ్చజెండా ఊపడంతో రచ్చకెక్కాయి. ఈ ఇద్దరు నేతలు పోటాపోటీగా ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ లో చేర్చుకోవటం పార్టీలో చిచ్చురేపింది. వాస్తవానికి ఈ ఇద్దరి మధ్య పొరపచ్చలకు వనపర్తి ఎమ్మెల్యే టికెట్ కారణం. మొదట చిన్నారెడ్డిని వనపర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించి%శా% చివరి నిమిషంలో మేఘారెడ్డికి మార్చారు.అసెంబ్లీ ఎన్నికల్లో అంతా సైలెంట్ గా ఉన్నప్పటికీ అనంతర పరిణామాలు నియోజకవర్గంలో ఈ ఇద్దరు రెండు వర్గాలుగా విడిపోయారు. ఎమ్మెల్యే, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నియోజకవర్గంలో ఒకరికొకరు సమాచారం లేకుండా చేరికలు చేపట్టడం తాజాగా వివాదానికి అగ్గి రాజేసింది. ఇటీవలే చేరికల సందర్భంగా ఈ ఇద్దరు నేతల మధ్య సైలెంట్ వార్ ను బహిర్గతం చేసింది. నియోజకవర్గంలోని తాడిపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల చేరిక కార్యక్రమం నియోజకవర్గ కాంగ్రెస్ లో వివాదంగా మారింది.అదే ప్రాంతానికి చెందిన చిన్నారెడ్డి వర్గం నేతలకు తెలియకుండా ఎలా పార్టీలోకి ఆహ్వానిస్తారని వివాదం మొదలైంది. ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసి చేరికల అంశంపై తేల్చుకోవాలని డిసైడయ్యారు. పదేళ్ల అధికారంలో ఉందని తమను కేసులు పెట్టి వేధించిన వారిని పార్టీలో చేర్చుకోవద్దని ఎమ్మెల్యే మేఘారెడ్డితో మాట్లాడుతుండగా ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో చిన్నారెడ్డి వర్గానికి చెందిన గోపాల్ పేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాణేష్ గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేశాడు. అయితే మిగిలిన వారు అడ్డుకుంటున్న క్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిపై కూడా పెట్రోల్ పడింది. దీంతో అక్కడే ఉన్న మిగిలిన కార్యకర్తలు, గన్ మెన్ లు గణేష్ గౌడ్ ను పక్కకు తీసుకెళ్లీ పోలీసులకు అప్పజెప్పారు.ఒక్కసారిగా ఈ ఘటన ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మధ్య ఉన్న వర్గ పోరు కలకలం రేపింది. రోజు రోజుకు ఈ ఇద్దరి మధ్య బేధాభిప్రాయాలు పెరుగుతుండడం పార్టీలో గందరగోళం నెలకొంది. పార్లమెంట్ ఎన్నికల వేళ ఈ ఇద్దరు నేతలు అభ్యర్థి విజయం కోసం కలిసి పనిచేయకపోతే కష్టమేనన్న భావనలో ఉన్నారట క్యాడర్. అధిష్టానం చొరవ తీసుకుంటుందా లేక అలాగే వదిలేస్తుందా వేచి చూడాలి.

# పెళ్లిలో పురోహితుడికి అవమానం..

- ఖండించిన పలు సంఘాల నేతలు



**టి మీడియా, ఏప్రిల్ 22,కాకినాడ:**
జిల్లా మూలపేట గ్రామంలో ఒక సభ్య సమాజం సిగ్గుపడే ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే పిఠాపురం మండలం మూలపేట గ్రామంలో గ్రామ పురోహితునిగా తన వృత్తిని నిర్వహిస్తున్నారు ఆచెళ్లా సూర్యనారాయణ మూర్తి శర్మ. ఏప్రిల్ 12న వివాహం నిమిత్తం నాగమణి అనే మహిళ కుమారుడి పెళ్ళికి పురోహితునిగా వెళ్లాడు. పెళ్లి తంతు జరుగుతున్న క్రమంలో అక్కడ ఆకతాయిలు కొంతమంది ఆ పురోహితుడు మీద విచక్షణారహితంగా, కించపరిచే విధంగా అక్కడున్న వస్తువులతో దాడికి పాల్పడ్డారు. పెళ్లి జరుగుతున్న క్రమంలో పురోహితుడు మీద పసుపు, కుంకుంమ వేసి అసౌకర్యానికి గురిచేశారు. అలాగే కళ్యాణ వేదికపై ఉన్న వస్తువులు చిందర వదరగా పడేసి అతన్ని అవమానానికి గురి చేశారు. ఈ మొత్తం వ్యవహారాన్ని అక్కడ ఉన్న వీడియోగ్రాఫర్ డిపి క్రియేషన్ షఉట్ చేసి పురోహితున్ని అవమానిస్తూ పెళ్లి చేసే బ్రాహ్మణుని వీడియోకి సాంగ్ పెట్టి సోషల్ మీడియాలో అప్లోడ్ చేశాడు. దీంతో ఈ వీడియో రాష్ట్రమంతా వైరల్?గా మారింది.ఈ సంఘటన తెలుసుకున్న విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, జయ హనుమాన్ సేవా సమితి, పిఠాపురం పలు హిందూ సేవా సంఘాలు, బ్రాహ్మణ సేవా సంఘాలు తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో బాధిత పురోహితుడని పిఠాపురం విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ అధ్యక్షులు దువ్వా వెంకటేశ్వరరావు, జై హనుమాన్ సేవాసమితి అధ్యక్షులు సురేంద్ర దత్త, బ్రాహ్మణ సభ్యులు విజయ జనార్ధనాచార్యులు, చెరుకుపల్లి శ్రీరామ్మోహన్ ఆనందు తదితరులు పురోహితుని పరామర్శించారు. ఈ ఘటనపై పెళ్లి జరిగిన ఇంటికి వెళ్లి ఆరాతీశారు. ఇలాంటి ఆకతాయి చేష్టలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు. పెళ్లి జరిగిన వారి బంధువుల ఇంటికి వెళ్లి ఆకతాయిల వివరాలు రాబట్టే ప్రయత్నం చేశారు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దీనిని చూసిన నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ ఘటనపై ఎండోమెంట్ కమిషనర్ సత్యనారాయణ స్పందిస్తూ బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.



## ప్లాస్టిక్ గోదాంలో అగ్ని ప్రమాదం..

**టి మీడియా, ఏప్రిల్ 22,హైదరాబాద్:**
హైదరాబాద్ లోని ఓ ప్లాస్టిక్ గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించింది. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపేట్ ఏరియాలో ఓ ప్లాస్టిక్ గోదాం మంటలు చెలరేగాయి. షాక్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి.. కాసేపటికే దట్టమైన పోగతో మంటలు ఎగిసిపడ్డాయి. రోజూ లానే కూలీలు సోమవారం ఉదయం గోదాం తెరిచి పనులు చేస్తున్నారు. అందులో పనిచేసే లేబర్ ఉదయం 9గంటలకు మిషన్ ఆన్ చేసి పనులు చేస్తుండగా షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు విస్తరించి దట్టమైన పొగలు అలుముకున్నాయి. వెంటనే అక్కడ పనిచేసే సిబ్బంది బాలాపూర్ పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. రెండు ఫైర్ ఇంజన్ తో మంటలు అర్పారు. ప్లాస్టిక్ గోదాం యజమాని హాజీబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలాపూర్ పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## చిరు వ్యాపారులకు న్యాయం జరగాలి

**టీ మీడియా, ఏప్రిల్ 22, వనపర్తి బ్యూరో :**
చిరు వ్యాపారుల సమస్యలపై వనపర్తి మున్సిపాల్ కమీషనర్ కి వినతిపత్రం అందజేసిన కాంటెస్టెండ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్ సోమవారం వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ%శీ%లో కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ చిరు వ్యాపారుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో రాజీవ్ చౌక్ ప్రాంతం లో 40 స%శీ%వత్సరాల చిరువ్యాపారం చేస్తూ జీవనం సాగించే వారిని రోడ్ కటింగ్ లో భాగంగా వాటిని తొలగించడం జరిగింది.ఈమధ్య కాలంలో కొందరు వ్యక్తులు ఇష్టారీతిలో షెడ్లు, డబ్బాలు నిర్మి%శీ%చుకుంటున్నారు. ఇలా నిర్మించుకోవడం వల్ల మిగతా వారు ఉపాధి కోల్పో తునం అని చిరు వ్యాపారులు దయానంద్ ముదిరాజ్ ను ఆశ్రయించారు. ఈ అంశం పై మున్సిపల్ అధికారులు స్పందిచి చిరు వ్యాపారుల%శీ%దరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

- ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 22, మహానంది:**
మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఈ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని, మండలంలోని అన్ని శాఖల అధికారులు శాఖల వారీగా నివేదికలతో హాజరుకావాలన్నారు. అలాగే మండలంలోని అందరూ ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, జెడ్పిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

## పది పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని



**టీ మీడియా, ఏప్రిల్ 22, మహానంది:**
మహానంది మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం నియోజకవర్గం ఏపీ మాదాసి కురువ రిజర్వేషన్ సమితి కన్వీనర్ గజ్జ పెద్ద పక్కీరయ్య కుమార్తె గజ్జ సాయి చరిత సోమవారం విడుదలైన పదవతరగతి పరిక్ష ఫలితాలలో 600 కు 589మార్కులు సాధించింది. నంద్యాల గురు రాజా హై స్కూల్ నందు పదవ తరగతి విద్యాభ్యాసం చేసింది.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిని, తల్లిదండ్రులు, కుటుంబ, పలువురు అభినందించారు.

## జగన్ పాలనపై నిరసనగా వేలు నరుక్కున్న మహిళ

- దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లి ఘటన



**టి మీడియా, ఏప్రిల్ 22,ఢిల్లీ:**
ఆంధ్రప్రదేశ్ లో జగన్ సర్కారు అరాచక పాలన కొనసాగిస్తోందని ఓ మహిళ ఏకంగా తన బొటనవేలును కోసుకుని నిరసన తెలిపింది. దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ లను కలుసుకునే ప్రయత్నం చేసింది. వారిని కలవడం వీలుకాకపోవడంతో జగన్ పాలనలో ఏపీలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను దేశం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో తన వేలును నరుక్కున్నట్లు తెలిపింది. ఈమేరకు సోషల్ మీడియాలో బాధితురాలు విడుదల చేసిన ఓ వీడియో ప్రస్తుతం వైరల్ గా మారింది. వీడియోలోని వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా పత్తిపాడు నియోజకవర్గానికి చెందిన కోపూరు లక్ష్మీ ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు.. పత్తిపాడు నియోజకవర్గంలో జగన్ ప్రభుత్వం అరాచకాలకు అంతులేకుండా పోయిందని చెప్పారు. మహిళలతో గంజాయి అమ్మించడం మొదలుకొని తప్పుడు పత్రాలతో ఆస్తులను, భూములను కాజేయడం వంటి దారుణాలు ఎన్నో జరుగుతున్నాయని వాపోయారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై దాడులు, కత్తులు, రాడ్లతో బెదిరించడం నిత్యకృత్యం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై ఎన్నో అరాచకాలకు పాల్పడుతున్నారని, వీటన్నింటినీ రాష్ట్రం, దేశం, ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాలని ఢిల్లీకి వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రెసిడెంట్, సీజేఐ, ప్రధాన మంత్రిని కలవాలని ప్రయత్నించినా సాధ్యంకాలేదని వివరించారు. దీంతో వారి ఆఫీసులలో వినతిపత్రాలు అందజేసి, తన వేలును కోసుకోవడం ద్వారా నిరసన తెలుపుతున్నానని చెప్పారు. తాను చేసిన పనికి అందరూ క్షమించాలంటూ కోపూరు లక్ష్మీ వీడియోలో కోరారు.

## హాస్టల్‌లో ఘోరం..సాఫ్ట్‌వేర్ ప్రాణం తీసిన సంపు

- అలా నడుచుకుంటూ వెళుతూ మృత్యుఒడిలోకి..




**టీ మీడియా, ఏప్రిల్ 22,హైదరాబాద్ :**
నిత్యం నడిచే తోవ. హాస్టల్ లోకి వచ్చేది అటు నుంచే. బయటకు వెళ్లేది అటు నుంచే. అయితే హాస్టల్ యజమాని నిర్లక్ష్యం, ఆ సాఫ్టవేర్ ఇంజనీర్ని చంపేసింది. రెప్పపాటులో ఆ యువకుడి ప్రాణం తీసేసింది. 24 ఏళ్ల సాఫ్టవేర్ ఉద్యోగి%శా%హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యానికి బలై పోయిన ఘోరం అందరిని కలచివేస్తోంది. హైదరాబాద్ రాయదుర్గంలోని షణ్ముఖ హాస్టల్లో ఈ విషాదం చోటు చేసుకుంది. నీటి సంపు పైకప్పు తెరిచి ఉండటంతో ఈ ప్రమాదం జరిగింది. షేక్ అక్మల్ %శా%రోజు లాగానే తినడానికి పార్సిల్ తీసుకుని బయటనుంచి హాస్టల్‌లోకి వచ్చాడు. గేటు తీసుకుని నాలుగు అడుగులు వేశాడో లేదు..మృత్యువులా నోరు తెరుచుకుని చూస్తున్న సంపు, అతడ్ని మింగేసింది. చూసుకోకుండా అడుగులు వేయడంతో అతగాడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. మృతుడిది ఖమ్మం జిల్లా ఇల్లెందు అని పేర్కొంటున్నారు.పడిన వెంటనే తలకు బలమైన గాయం అవ్వడంతో సంపు లోనే మృతి చెందాడు ఆ సాఫ్టవేర్ ఉద్యోగి. సంపు పై కప్పు పెట్టకుండా నిర్లక్ష్యం వహించిన హాస్టల్ యజమానిపై కేసు నమోదు చేశారు రాయదుర్గం పోలీసులు. సీసీటీవీ కెమెరాల్లో నమోదైన దృశ్యాల ద్వారానే ఈ విషాదం వెలుగులోకి వచ్చింది. అతడు సంపులో పడ్డాక పెద్ద శబ్దం వచ్చింది. అక్కడే ఉన్న పిల్లలు సౌండ్ వచ్చిందని అలర్ట్ చేయడంతో హాస్టల్ నిర్వాహకుడు వాళ్లను కోప్పడ్డాడు. అయినా అనుమానంతో సంపు దగ్గరకు వచ్చి చెక్ చేశాడు. గేటు తీసి ఉండడం, సంపు పక్కనే అరటిపళ్లు పడి ఉండడాన్ని గమనించి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. కాసేపు అటు ఇటు చూసి సంపు మూత పెట్టి వెళ్లిపోయాడు.ఆ యువకుడు గేటు తీసుకుని రావడం, వచ్చిన వెంటనే సంపులో పడడం వీడియోలో చూడొచ్చు. పిల్లలు అలర్ట్ చేయడంతో హాస్టల్ నిర్వాహకుడు ఎలా వ్యవహరించాడో కూడా కనిపించింది. ఇలా.. నిర్లక్ష్యం సంపేసింది. నిండు ప్రాణం తీసేసింది. ఇప్పుడు మృతుడి కుటుంబానికి ఏమని సమాధానం చెప్పగలదు హాస్టల్ యాజమాన్యం..అక్మల్ సంపులో పడడాన్ని తాను చూడలేదంటున్నారు హాస్టల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి.

## సిఎం సభను విజయవంతం చేయండి

- పత్రిక సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**టీ మీడియా ఏప్రిల్ 22 చిన్నంబావి:**
మండల కేంద్రం లోని కాంగ్రెస్ కార్యాలయం లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,అధ్యక్షతన పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ తాలూకా సీనియర్ నాయకుడు మందడి చిదంబర్ రెడ్డి,మాట్లాడుతూ మంగళ వారం నాడు జరిగే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి, నామినేషన్ కార్యక్రమానికి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,భారీ గా తరలి వెళ్లి నామినేషన్ అనంతరం జరిగే సిఎం రేవంత్ రెడ్డి,పాల్గొనే సభ ను విజయవంతం చేయాలని, మే 13 వ తేదీన జరిగే ఎన్నికలలో జూపల్లి కృష్ణారావు,సారథ్యం కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజార్టీ వొచ్చే దిశగా ప్రతి కార్యకర్త సమిష్టిగా పని చేయాలని ఆయన అన్నారు.అనంతరం మండల యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు,మాట్లాడుతూ వొచ్చే ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మండలం నుండి భారీ మెజార్టీ నీ ఇవ్వాలని,అభ్యర్థి గెలుపు కు ప్రతి కార్యకర్త సైనికుడిలా గా పని చేయాలని,గత అసెంబ్లీ ఎన్నికల లో వొచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీ వొచ్చే దిశ గా గ్రామాల్లోని ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు,కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు,రామస్వామి యాదవ్,ఈదన్న యాదవ్,సుధాకర్ నాయుడు,యువ నాయకులు గంగరి శ్రీను,జగదీష్,నరేష్,కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## ఎండ'లో ద్విచక్ర వాహనాలు జరభద్రం

- పెట్రోల్ ట్యాంకుల పట్ల అప్రమత్తత
- ఎక్కువ దూర ప్రయాణం జరభద్రం
- సీనియర్ మెకానిక్.. పద్మారావు



**టీ మీడియా, ఏప్రిల్ 22, పటాన్ చెరువు:**
పట్టణంలోని మల్లికార్జున బైక్ మోటార్స్ సీనియర్ మెకానిక్ యజమాని పద్మారావు మాట్లాడుతూ, వేసవిలో ఎండల తాపం నుంచి బయటపడి ఆరోగ్యంగా ఉండేందుకు ప్రజలు ముందస్తుగా అనేక రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటారు. మనం నిత్యం వాడే ద్విచక్ర వాహనం విషయంలోనూ ఆ జాగ్రత్తలు అవసరం. అలా తీసుకోకుంటే ఇంధన పరంగా నష్టపోతాం. దానితోపాటు వాహనం మరమ్మతులకు గురై కొత్త ఇబ్బందులు వస్తాయి. ముఖ్యంగా పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఎండలోనే వాహనాలను నిలపడం ద్వారా రంగు వెలిసిపోతాయి. ఇంజిన్ నుంచి పొగలు రావడం, టైర్‌పంక్చర్ కావడం వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. వీటిని అరికట్టేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. అధిక దూరం వాహనాల్లో ప్రయాణించేటపుడు జాగ్రత్తలు పాటించాలి మధ్యలో గంటగంటకు వాహనం ఆపి ఇంజన్ చల్లబరచాలి.లేకుంటే వాహనాలు వేడికి కి వాహనాలు కాలిపోయే ప్రమాదం ఉంటుంది.. వాటి నుంచి గట్టెక్కాలంటే వేసవిలో వాహనదారులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే వాహనాన్ని ఎండలో పార్కింగ్ చేస్తే ఇంధనం ఆవిరవుతుంది. ట్యాంకులను ఇనుముతో తయారు చేయడంతో ఎండకి ఆ ట్యాంకులు వేడెక్కి అందులోని పెట్రోల్, డీజిల్ ఆవిరవుతుంది.వాహనాన్ని గంటసేపు ఎండలో ఉంచితే సుమారు 40 నుంచి 80 మిల్లీ లీటర్లు ఇంధనం మాయమవుతుంది. అని పేర్కొనడం జరిగింది అంతేకాకుండా ఎండకు ఉంచిన వాహనాల టైర్లు, ట్యూబ్‌లు మెతకబడి వాటి సామర్థ్యం తగ్గిపోతుంది. సాధ్యమైనంతరకు నీడలోనే వాహనాలను పార్క్ చేస్తే ఉత్తమం అని ద్విచక్ర వాహనదారులకు మెకానికులు హెచ్చరించడం జరుగుతుంది.

## ఘనంగా ప్రి స్కూల్ డే

- పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆసియా



**టీ మీడియా ఏప్రిల్ 22 చిన్నంబావి:**
మండలం అమ్మాయి పల్లి గ్రామం లోని అంగన్వాడి కేంద్రం లో ప్రి స్కూల్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆసియా,ఆర్.ఐ.రాములు, పంచాయితీ కార్యదర్శి రాఘవేందర్,లు పాల్గొని వారు మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలకు అంగన్వాడి సెంటర్ మెదట్టి మెట్టు అని, వారి విద్య బుద్ధులు ఇక్కడి నుంచే ప్రారంభమవుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆసియా,తో, పాటు అంగన్వాడి టీచర్ సుధారాణి,ఆయా ధర్గమ్మ,చిన్నారుల తల్లిదండ్రులు,తదితరులు, పాల్గొన్నారు.



## మేజిక్ రాజాకు 'సకల కళా ప్రవీణ' అవార్డు

**టీ మీడియా,ఏప్రిల్ 22, గోదావరిఖనిప్రతినిధి:**
ప్రముఖ కళాకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. సోమవారం ఆయన 'సకల కళా ప్రవీణ అవార్డు'ను అందుకున్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ సోమవారం దుర్గా నగర్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలు-2024 కార్యక్రమంలో అతిథులుగా హాజరైన సింగరేణి ఆర్జీ-1 జిఎం చింతల శ్రీనివాస్, నక్షత్ర డెవలపర్స్ చైర్మన్లు కంపటి అనిల్, చిర్ర రాజు, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కజాంపురం రాజేందర్, సంస్థ గౌరవాధ్యక్షుడు పెద్దంపేట శంకర్ గౌడ్, సంస్థ బాధ్యులు సురభి శ్రీధర్, సిహెచ్ కిషన్ రావు రాజాకు అవార్డును అందజేసి అభినందించారు. మేజిక్, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, యాంకరింగ్ వంటి పలు కళలలో నిష్ణాతుడైన మేజిక్ రాజా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలలోనూ తన కళా ప్రదర్శనలతో రాణిస్తూ ఎన్నో అవార్డులు పొందినందుకుగాను, రాజాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వహకులు తెలిపారు. కాగా రాజా అవార్డును అందుకోవడం పట్ల స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, రామగుండం యూట్యూబర్స్ అసోసియేషన్, నియర్ అండ్ డియర్, గోదావరి సరిగమలు సభ్యులు, కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## పదో తరగతి ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాలు

- 78.89 శాతం ఉత్తీర్ణత
- మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య



**టీ మీడియా, ఏప్రిల్ 22, మహానంది:**
మండలంలోని పదవ తరగతి పరీక్షలు 11 పాఠశాలల్లో 521 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా411 విద్యార్థులు 78.89 ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తిమ్మాపురం మోడల్ స్కూల్ విద్యార్థి రుచిత 573 మార్కులు, గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి పాఠశాలలో విద్యార్థి అజయ్ 549, ఉషా పల్లవి 537మార్కులు, శాంతినికేతన్ పాఠశాలలో విద్యార్థినిలు గౌసియా 589, లావణ్య 581, గౌరీ సాహితి 572, సి. చైతన్య 568 మార్కులు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి వినీల్ 530 మార్పులు, సాధించారని తెలిపారు.మహానంది మండలంలోని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 78.89 వచ్చిందన్నారు. వీరితోపాటు పలువురు విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు.అలాగె మహానంది గ్రామానికి చెందిన మునగనూరు రమేష్ కుమారుడు, మునగనూరు సుశాంత్ 590 మార్కులు, అదే గ్రామానికి చెందిన మిద్దె నాగ పుల్లయ్య కుమార్తె, మిద్దె మీనా సునంద 573 మార్కులు సాధించారు.వీరు నంద్యాలలోని గురు రాజా స్కూల్ నందు చదివారు. క్రీస్తు జ్యోతి పాఠశాల కరస్పాండెంట్ షిధిన్ శామ్యూల్ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను క్రీస్తు జ్యోతి పాఠశాల ప్రిన్సిపాల్ జీనా బాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను అభినందించారు.

## గుడ్ షెఫర్డ్ పాఠశాలలో జ్యూస్ ప్యాకెట్ల పంపిణీ చేసిన ఇంద్రకరణ్ రెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 22,పెద్దపల్లి బ్యూరో:**
పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలంలోని గుడ్ షెఫర్డ్ పాఠశాల లో సోమవారం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థిని పులి ఆరోహి ఆమె చదువుతున్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విజయవంతంగా 2023-24 సంవత్సరం చివరి పరీక్షలు దిగ్విజయంగా ముగించుకొని 2024-25 విద్యా సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా తమ తోటి స్నేహితులు వేసవి సెలవులను ఆహ్లాదంగా గడపాలని కోరుకుంటూ సుమారుగా 300 మంది కి జ్యూస్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆరోహి తల్లితండ్రులు పులి మౌనిక ఇంద్రకరణ్ రెడ్డి లు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది వీరితోపాటు పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు సిలువేరి శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.